క్లుప్తంగా

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



తక్కెళ్లపాడులో అవగాహన కల్పిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

**ఎర్రుపాలెం:** మండలంలోని మామునూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా మధిర ఏడీఈ అనురాధ, స్థానిక ఏఈఈ ఆర్ శ్రీనివాసరావులు మాట్లాడారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ చీనా, లైన్ ఇన్‌స్పెక్టర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు ప్రారంభం

**ముదిగొండ:** తెలంగాణ ఓపెన్‌స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్‌లో ప్రవేశం పొందుటకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చిరుమర్రి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎస్‌వీకే ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలకు చిరుమర్రి ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్, నాజర్‌లను సంప్రదించాలని ఆయన కోరారు.

## 'ఆశ'ల సమస్యలు పరిష్కరించాలి

**ఎర్రుపాలెం:** ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహారావు, ఆశా కార్యకర్తల మండల కమిటీ అధ్యక్షురాలు సుధారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని బనిగండ్లపాడులోని పీహెచ్‌సీ ఎదుట ఆశాలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో ఆశాలపై వేధింపుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇన్‌చార్జ్ డాక్టర్ సాకేత్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రమాదేవి, విమలకుమారి, ఉషారాణి, వెంకట్రావమ్మ, మరియమ్మ, విజయలక్ష్మి, సంధ్యారాణి, పార్వతి, వీరమ్మ, మణి, సుజాత, వెంకటనర్సమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో పిక్‌పాకెటర్

**వైరా:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం వైరాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే కార్యక్రమంలో దొంగలు హల్‌చల్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శిలాఫలకం ఆవిష్కరించే క్రమంలో ఒక్కసారిగా పార్టీ నాయకులు, అధికారులు గుమిగూడడం, భట్టిని కలిసే ప్రయత్నంలో తోపులాట జరిగింది. ఆ సమయంలో ఏపీలోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోపి ఒక వ్యక్తి వెనుక జేబులో నుంచి రూ.40 వేలు తీస్తుండగా సీఐ సునావత్ సాగర్ పట్టుకొని పోలీస్‌స్టేషన్ తరలించారు. అతని వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరుగురిపై కేసు నమోదు

**చింతకాని:** మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెనుగొండ నాగమణిని పంచాయతీకి పిలిపించిన గ్రామానికి చెందిన తమ్మిశెట్టి గోపి, రాజేశ్వరి, నారాయణమ్మ, మాధవరావు, చింతల పిచ్చయ్య, నర్సింహారావు పెనుగొండ నాగమణిని పంచాయతీకి పిలిపించి ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తూ కొట్టారు. అనంతరం ఆమె ఇంట్లోకి ప్రవేశించి ఆమెతో పాటు భర్త నసీస్‌పై కూడా కారం చల్లి కర్రలతో కొట్టి గాయపరిచి వస్తువులను ధ్వంసం చేశారు. బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కారేపల్లి:** కారేపల్లి క్రాస్‌రోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలోని కారేపల్లి టౌన్ ఫీడర్, గాంధీనగర్ ఫీడర్, కారేపల్లి రూరల్ ఫీడర్, విశ్వనాథపల్లి ఫీడర్ గ్రామాలలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వ్యవసాయ మోటర్లకు, ఇండ్లల్లో విద్యుత్ సరఫరాలో నిలుపుదల జరుగుతుందని, సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా అంతరాయాన్ని వినియోగదారులు గమనించాలని.. ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కొణిజర్ల:** కొణిజర్ల, చింతకాని మండలాల్లో 33కేవీ లైన్ల మరమ్మతులు నిర్వహించడం, లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకుగాను శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పెద్దగోపతి సబ్‌డివిజన్ ఏడీఈ ఎల్ తిలక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొణిజర్ల, పెద్దగోపతి, కొదుమూరు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ఆదివాసీ దినోత్సవం



సత్తుపల్లిరూరల్: ఏకలవ్యుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ చటర్జీ, దయానంద్ తదితరులు

**సత్తుపల్లిరూరల్:** సత్తుపల్లి మండలం గంగారంలోని 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవంలో కమాండెంట్ పీజీపీసీ.చటర్జీ, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఫంక్షన్‌హాల్‌లో కమాండెంట్ కుమురం భీం చిత్రపటాకి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బెటాలియన్ సహాయ దళాధిపతి ఎస్.డి.రంగారెడ్డితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

**సత్తుపల్లి పట్టణంలో..**

**సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి పట్టణంలోని కుమురం భీం విగ్రహానికి ఆదివాసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, భీమయ్య, రాజారావు, గోవర్ధన్, వీరాస్వామి, సూరిబాబు, విష్ణు, రాజేష్ పాల్గొన్నారు.

**మర్లపాడులో..**

**వేంసూరు:** మండలంలోని మర్లపాడులో శుక్రవారం ఆదివాసీ వేంసూరు మండల అధ్యక్షులు రేగుల రమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించగా.. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాస శ్రీను మట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు రమేష్, బాలకృష్ణ, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

**పెనుబల్లి:** పెనుబల్లిలోని తహసీల్ ఎదుట ఉన్న కుమురం భీం విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సురేష్, గంగాధర్, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, రుద్రాజారాణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపురంలో..**

**మధిర:** మండలంలోని వెంకటాపురంలో హ్యూమన్ రైట్స్, మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తిరుపతిరావు, గ్రామస్తులు శ్రీనివాసరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

**బస్వాపురం పాఠశాలలో..**

**కొణిజర్ల:** మండలంలోని బస్వాపురంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, తనికెళ్ల గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు.. విద్యార్థులకు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలపై ఉపన్యాసం, డ్రాయింగ్, ముగ్గులు, పాటలు, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నవ్య, అధ్యాపక బృందం, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారావు, సక్రాం, భాస్కర్, నాగేశ్వరరావు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు

**కారేపల్లిలో..**

**కారేపల్లి:** మండలంలోని గిద్దెవారిగూడెం, పేరుపల్లి, ఎర్రబోడు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి.. కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రాంప్రసాద్, శివరామ్, నాగేశ్వరరావు, భాస్కర్, రామ్మూర్తి, గురవయ్య, చంద్రయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మధిర: అవగాహన కల్పిస్తున్న కోట వెంకట్



సత్తుపల్లిటౌన్: కుమురం భీం విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు



కొణిజర్ల: గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన వేషధారణలో బాలురు



పెనుబల్లి: కుమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



కారేపల్లి: గిద్దెవారిగూడెంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



వేంసూరు: మాట్లాడుతున్న ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు శ్రీను

# ఆర్థిక పరిపుష్టికి 'మహిళా శక్తి'



కల్లూరులో బ్యూటీ పార్లర్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

**కల్లూరు:** మహిళలు ఆర్థికంగా ఎదుగేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ మేరకు కల్లూరులో ప్రొప్రైటర్ బొల్లం రాధ ఖుషి బ్యూటీ పార్లర్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ పి.సునీత, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ ఏనుగు సురేష్‌బాబు, ఏపీఎం వెంకట్రావ్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీరామ్‌లు ప్రారంభించారు. అదే విధంగా లావణ్య టైలరింగ్ సెంటర్, నాగమణి ఫ్యాన్సీ సెంటర్, పైళ్ళ నాగమణి కర్రీ పాయింట్‌ను బ్యాంక్ లింకేజ్ రుణాలు పొంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ మండల సమాఖ్య పాలకవర్గం కమిటీ సభ్యురాలు నిర్మల, సీసీలు రాజ్యలక్ష్మి, సీహెచ్ శ్యామలాదేవి, వెంకట్రావమ్మ, గ్రామ దీపకలు జొన్నలగడ్డ కుమారి, నాగలక్ష్మి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**పిండిమిల్లు ప్రారంభం..**

**కల్లూరురూరల్:** మండలంలోని ఎర్రబంజరులోని ఎం.కృష్ణవేణి అనే మహిళలకు రూ. 1.50 లక్షలు రుణం మంజూరు చేసింది. దీంతో ఆమె ఏర్పాటు చేసుకున్న పిండిమిల్లును ఐకేపీ ఏపీఎం వెంకటరామారావు ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని విశ్వనాధపురం, పేరువంచ, ముగ్గువెంకటాపురం, పాయపూర్, గోకవరం, వివిఎస్‌తండా, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి గ్రామాల్లోని మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో సమాఖ్య పాలకవర్గ కమిటీ సభ్యులు శ్యామలాదేవి, జి.నిర్మల, సిబ్బంది రాజ్యలక్ష్మి, గ్రామ దీపిక జయకుమారి, నాగలక్ష్మి పాల్గొన్నారు.



ఎర్రబంజరులో పిండి మిల్లు ప్రారంభిస్తున్న దృశ్యం

**కటింగ్ షాపు ..**

**వేంసూరు:** ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మండల పరిధిలోని కుంచపర్తిలో తెలంగాణ ప్రగతి జయకృష్ణ హెయిర్ స్టైల్‌ను శుక్రవారం ఏపీఎం శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు నాగ చెన్నారావు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, వీఓ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**తల్లాడ:** ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల వైద్యాధికారి రత్నమనోహర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 27 జీపీల్లో జ్వరాల సమస్య పట్టి పీడిస్తుందన్నారు. బాలపేటలో మరింతగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, రాయల రమేష్, తమ్మిశెట్టి కృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**కారేపల్లి:** గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పీవైఎల్, పీఓడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో కారేపల్లిలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కారేపల్లి పీహెచ్‌సీ, ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రాలను అందించారు.



తల్లాడ వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణి మాట్లాడారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్, ఎన్డీ మాస్‌లైన్ నాయకుడు తేజ్యా నాయక్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగతాయి, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు శోభ, పాపారావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఇలా.. ప్రయాణించేది ఎలా..?

**కల్లూరురూరల్:** మండలంలోని కొర్లగూడెం నుంచి కుప్పెనకుంట్లకు వెళ్లే రహదారి కురుస్తున్న వర్షాలకు భారీ కోతకు గురైంది. దీంతో ఈ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. కొర్లగూడెంతో పాటు పేరువంచ, పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామాలకు చెందిన సుమారు 600 ఎకరాల ఆయకట్టు భూములు ఈ రహదారి వెంట ఉన్నాయి. రైతులు ఈ రహదారిపైనే రాకపోకలు సాగిస్తూ వ్యవసాయ పనులు చేస్తుంటారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేయించాలని కొర్లగూడెం మాజీ సర్పంచ్ బైరెడ్డి నర్సింహారెడ్డి, రైతులు మోదుగు రాగమయ్య, పానుగంటి అంజన్‌రావు, గుంజు రాంబాబు, చాట్ల సునీల్‌కుమార్ కోరారు.



పేరువంచ - కుప్పెనకుంట్ల గ్రామాల మధ్య భారీ కోతకు గురైన రహదారి

## బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలకు మహర్దశ



కమల్‌రాజ్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

**మధిర:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పాలనలోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయని మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పదవీకాలం పూర్తైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం జెడ్పీ చైర్మన్‌గా పదవీకాలం పూర్తైన కమల్‌రాజ్‌ను పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ అప్పారావు, వేణు, నరేందర్ రెడ్డి, నారాయణరావు, జగన్మోహన్‌రావు, జేవీ రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**తల్లాడ:** ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. తల్లాడలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు ఏ విధమైన ఇల్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, దయాకర్‌రావు, రంజాన్, శివ పాల్గొన్నారు.

## విత్తరణల వెల్లువ..

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

**మధిర:** మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నల్లమల రాజ్యం జ్ఞాపకార్థం ఆమె అల్లుడు పారుపల్లి వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందించినట్లు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, రిటైర్డ్ ఎంపీడీఓ నాగేశ్వరరావు, మున్సిపల్ ఏఈ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి విత్తరణ

**వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజశేఖర్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు చిరు వ్యాపారికి శుక్రవారం లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు కొల్లా రాంబాబు అధ్యక్షతన డిస్ట్రిక్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో రూ.12 వేలు విలువ చేసే తోపుడు బండిని విత్తరణగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు ఉంద్రూ శ్యాంబాబు, మరికంటి రాంగోపాల్, పెనుగొండ ఉపేందర్, లగడపాటి ప్రభాకర్, కట్ల సురేష్, తాటికొండ రాము తదితరులు పాల్గొన్నారు.




వైరా: తోపుడు బండి అందిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

**పాఠశాలకు కుర్చీలు..**

**కొణిజర్ల:** మండలంలోని పెద్దగోపతి జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఖమ్మంకు చెందిన బుగ్గవీటి ఈఎన్‌టీ ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు జ్ఞాపకార్థం ఆయన బంధువులు చావా రాజేశ్వరి, కొత్తా సతీష్‌లు 15 కుర్చీలు విత్తరణగా అందజేశారు. అనంతరం పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మార్క్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌ను సహించేది లేదు..

**పెనుబల్లి :** విద్యార్థినులను ఎవరు వేధించినా సహించేది లేదని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించగా.. కాలేజీ నుండి వెళ్తున్న సమయాన కొందరు ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు తెలిపారు. దీంతో ఆయన ఆకతాయిల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సత్తుపల్లి రూరల్ సీఐ ఎంఎల్.ముత్తిలింగయ్యగౌడ్, ఎస్సై కె.వెంకటేష్‌కు సూచించారు. అలాగే, విద్యార్థినులకు కళాశాలలో లేదా గ్రామాల్లో సమస్యలు ఉంటే నేరుగా ఎమ్మెల్యే రాగమయికి ఫోన్ చేయాలని నంబర్ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, కోటేశ్వరరావు, వంగా దామోదర్, దొంతు మాధవరావు, ప్రకాశ్, గోగినేని రమేష్, చిలుకుబత్తుల చెన్నారావు, మల్లెల రాజా పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం పూజలు

**మధిర:** మధిరలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సంత గుడిలో..



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**కారేపల్లి:** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు కారేపల్లి సంతగుడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పూజలు చేశారు. మంత్రి ప్రయాణిస్తున్న వాహనం గురువారం పంక్చర్ కాగా ఇకనుంచి అలాంటి ఘటనలు జరగకుండా చూడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తిరుపతిరావు తెలిపారు. పూజల్లో మల్లేల నాగేశ్వరరావు, శ్రీను, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం

**తల్లాడ:** మండలంలోని మల్సూర్‌తండాలో స్పోర్ట్ స్కూల్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులను శుక్రవారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గుగులోత్ ఉత్తేజ్ నాయక్, ధర్మసోత్ అనుశ్రీ లు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించారు. కార్యక్రమంలో హెల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరధ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, నందు నాయక్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అప్పగింత



మల్లేశ్వరిని బంధువులకు అప్పగిస్తున్న దృశ్యం

**మధిరరూరల్:** పల్నాడు జిల్లా గురజాలవాసికి చెందిన ఓ మతి స్థిమితం లేని మహిళను ఆర్కే ఫౌండేషన్ వారు అక్కున చేర్చుకుని ఆమె కుటుంబీకులకు అప్పగించారు. ఇటీవల రైతుకింద ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆమెను మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి కాపాడి.. ఆర్కేఫౌండేషన్‌కు అప్పగించారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబీకులు మధిర రైల్వే అధికారులను సంప్రదించగా.. ఆర్కే ఫౌండేషన్‌ను ఆశ్రయించి మల్లీశ్వరిని ఆమె కుటుంబ సభ్యుల సమక్షంలో అప్పగించారు. నెలరోజుల క్రితమే ఆమె ఆచూకి తెలియకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని బంధువులు తెలిపారు. దీంతో ఆర్కే ఫౌండేషన్‌కి, మధిర రైల్వే పోలీసులకి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ మృతి

**మధిర:** మండలంలోని అల్లీనగరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోసు వేలాద్రి(82) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సీపీఐలో సీనియర్ నాయకుడిగా ఉన్న యాదాద్రి 2019 నుంచి 2024 జనవరి వరకు అల్లీనగరం సర్పంచ్‌గా పనిచేశారు. గ్రామ అభివృద్ధిలో ఆయన కృషి మరువలేనిది. ఆయన మృతి పట్ల టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఐ నాయకుడు అన్నవరపు సత్యనారాయణ సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

**కారేపల్లి:** పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడు ఏపూరి బ్రహ్మం అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా గ్రామంలో మాజీ సర్పంచ్, సీనియర్ సీపీఐ నాయకులు గుగులోతు లాలు 36వ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా లాలు స్తూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు శంకర్, నాగయ్య, మండల కార్యదర్శి రామస్వామి, బాషింగ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**చింతకాని:** మండలంలోని జగన్నాథపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ మాజీసర్పంచ్, చింతకాని సొసైటీ మాజీ చైర్మన్ కోలేటి సూర్యప్రకాశ్‌రావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవా రం పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి



ముదిగొండ: కళాశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు, ఉపాధ్యాయులు

**ముదిగొండ:** విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీఓ వాల్మీకి కిషోర్ అన్నారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎంపీఓ శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతి ఇంటి పూలు, పండ్ల మొక్కలు కనీసం ఆరు మొక్కలైనా నాటాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**కల్లూరు:** కల్లూరులోని బాలికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తల్లాడ ఫారెస్ట్ రేంజర్ ఉమ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ రామ్‌సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఎండీ ఆజామ్‌అలీ, భరత్‌కుమార్, భీమా, ఉపేందర్, కేశవరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు పద్మావతి, నాగపద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..**

ఎస్‌ఎస్‌పీలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థులకు కల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.



కల్లూరు: బాలికోన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న రేంజర్ ఉమ



కారేపల్లి: చీమలపాడు సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

**అడసర్లపాడులో..**

**వేంసూరు:** మండలంలోని అడసర్లపాడులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి భూక్యా హుస్సేన్‌నాయక్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ రంజిత్‌కుమార్, విఠల్, బుచ్చాలు, రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చీమలపాడులో..**

**కారేపల్లి:** మండలంలోని చీమలపాడులో ఫారెస్ట్ సిబ్బంది, హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. చీమలపాడు, బాజుమల్లాయిగూడెం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, చీమలపాడు సెంటర్‌లో మానవహారాన్ని నిర్మించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఆయేషా, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.